స్టాఫ్ రూంలో రామ్మూర్తి పిచ్చి జోకులకు వగలబడి నవ్వుతు న్నారంతా.

"సార్! మిమ్మల్ని లత పిలుస్తున్నది." చెప్పాడు అటెండరు.

"ఏ లత?"

"ఫైనలియ రమ్మాయి."

"ర మ్మను."


ఆ అమ్మాయి లోనికి రాకముందే మరో సారి రామ్మూర్తి నోరు కంపు కొట్టింది.

"సర్!"

తల పై కెత్తి చూశాను. శోధిస్తున్న కళ్ళు. వంపు తిరిగిన భ్రుకుటి. దర్పంగా కొనదేలిన ముక్కు.

# ఆరాధన

## - దిలావర్




**సానపెడితే కానీ వజ్రం వెలుగు లీనదు. తెలియకుండానే వజ్రం లాంటి రచయిత్రిని తీర్చిదిద్దిన ఒక మాస్టారి 'ఆరాధన' కాస్తా 'ఆనందం'గా రూపాంతరం చెందిన వేళ-?**

●

కోల ముఖం. నుదుటిపై చిందర వందరగా వరచుకున్న కురులు. పంజాబీ డ్రెస్‌లో పచ్చని దేహకాంతి మెరిసి పోతున్నది. అంత పరీక్షగా లతను చూడ్డం అదే మొదటి సారి.

"ఎస్..." అన్నాను కను బొమలు చిట్లించి.

"సర్! నేను... నే నో కథ రాశాను." జంకుగా చెప్పింది లత.

నవ్వుగా న వ్వాను. నా నవ్వులో కించిత్ హేళన భావం.

"చూద్దాం... పద..." ఎక్జామినేషన్ బ్రాంచికి దారి తీశాను. అక్కడ ఎవ్వరూ లేరు. లతను కూర్చోమ్మని నేనూ రిలాక్స్‌డ్‌గా కూర్చున్నాను.

"ఇదిగోండి సార్!" లత కథ అందించింది.

"ఇంతకు ముం దేవన్నా రాశావా?"

"ఊఁహూ."

ఏకబిగిని కథ ఆసాంతం చదివాను. ఎంత

అణచుకుండా మనుకున్నా నాకు న వ్యాగడం లేదు. ఇమ్మెచ్యూరిటీ ప్రతి వాక్యంలో తొంగి చూస్తు న్నది.

"చూడు లతా ! బాగానే రాశా వన్నుకో.. కాని, ప్రే మంటే కేవలం స్త్రీ, పురుష శరీరాల కలయిక మాత్రమే అన్న వాదాన్ని బలపరుస్తున్నది నీ కథ. రతి నుంచి స్నేహం, వలపు నుంచి వాత్సల్యం, కామం నుంచి కరుణ పుట్టిన స్థితిలో ప్రేమ ఎంత ఉదాత్త స్థాయిని పొందుతుందో ఆలోచించావా? అమలిన శృంగారం అన్న పదం ఎప్పు డన్నా విన్నావా? ఆ స్థాయి కెదిగిన స్త్రీ పాత్రలను సృష్టించేందుకు ప్రయత్నించు. బెస్టాఫ్ లక్!" అన్నాను ఆమె ముఖ కవళికలను గమనిస్తూ.

"మంచిది సర్" అంది లత వినమ్రంగా.

ఆమె మాటల్లో చిత్తశుద్ధి ధ్వనించింది. నా మాటల్ని సీరియస్‌గానే విన్న దనిపించింది.

ఆ తర్వాత ఓ నెల రోజుల వరకూ లత నాకు కనిపించలేదు. ఆ రోజు స్టాఫ్ రూంలో కూర్చొని వీక్లీ తిరగేస్తున్నాను. 'అమృత హృదయం' అన్న కథ దగ్గర నా చూపులు ఆగాయి. కింద 'గౌతమి' అన్న రచయిత్రి పేరు ఉంది. కథ మొత్తం చదివాను. శైలి అద్భుతంగా లేక పోయినా నా మనసులో మెదులుతున్న అమలిన శృంగార భావానికి ప్రతి భావంతమైన రూపకల్పన చేసింది రచయిత్రి.

"ఎక్స్‌క్యూజ్ మి సర్!"

తలెత్తి చూశాను. ఎదురుగా లత. "హలో లతా ! ఈ వారం వీక్లీలో గౌతమి గారి కథ 'అమృత హృదయం' చదివావా? అమలిన శృంగారం అని ఓ సారి నీకు చెప్పానే ఆ విషయాన్ని గురించి చాలా బాగా రాసింది. తప్పకుండా చదువు."

"సరేనండి. సర్! నేను... నేను... ఇంకో కథ రాశాను..." భయం భయంగా నా కందించింది.

క థంతా చదివి పెదవి విరిచాను.

"వా టీజ్ దిస్? ఏం చెప్పా లనుకుంటు న్నావ్? తనను ప్రేమించిన అమ్మాయికి కడుపు చేశాడు. పెళ్ళి చేసుకోవడానికి తిరస్కరించాడు. అయితే అందుకు పరిష్కారం ఆ అమ్మాయి చావడమేనా? ఒక సహృదయునితో ఆ అమ్మాయి



అపకారం

"ఉపకారికి అపకారం చేయుట మంచి ఏమిట్రా గోపీ?"

"మీ రిచ్చిన హోం వర్క్ చేస్తున్నా... ఏవో తప్పులు చూపెట్టి మమ్మల్ని కొట్టడం, సార్!"

షేక్ బాబ్జీ [మార్టేరు]

కి పెళ్ళి జరిపించ వచ్చు కదా? ప్రియుడు ఎప్పు డయినా తటస్థపడితే ఆదరించి అతని మానసిక వైకల్యాన్ని సరి చేయువచ్చు కదా!" వినుగ్గా లత వైపు చూస్తూ అన్నాను.


"ఎస్ సర్!" అంది వినయంగా కాగితాలు అందుకుంటూ.

"నిరాశ పడకు. మళ్ళీ ప్రయత్నించు." అనున యిస్తున్నట్టు అన్నాను, మరీ హర్ట్ అవుతుందేమో ననిపించి.

"అలాగే సర్!" అంటూ వెళ్ళి పోయింది లత.

రోజులు యాంత్రికంగా దొర్లుతున్నాయి. నిర్జీవ మైన బతుకులోంచి నన్ను దూరంగా తీసుకు పోయి, ఉత్సాహానికి ఊపిరులు పోసేది సాహిత్యమే. అందుకే నేను నిజంగా బతికే కొద్ది రోజులైనా, ఈ సాహిత్యంతోనే.

వీక్లీలో గౌతమి కథ కనబడింది. గౌతమి మొ దటి కథతోటే నా అభిమాన రచయిత్రి అయింది. ఆత్రతతో అక్షరాల వెంట పరుగెత్తుతున్నాయి నా కళ్ళు. చివరికంటా చదివించే శక్తి ఆ కథలో ఉంది. వైవిధ్యమున్న ఇతివృత్తం. ఆకర్షణీయమైన శైలి. ప్రతిభావంతమైన చిత్రీకరణ. 'అవిటివాడు' అన్న కథ పేరు సముచితంగా ఉంది. కథలోని హీరో మానసిక అవిటితనాన్ని సుకుమారంగా వేలెత్తి





చూపింది రచయిత్రి. మనసులోనే అభినందించ కుండా ఉండలేక పోయాను. అ దేమిటో అచ్చు గౌతమి రాసే భావాలే తనలోనూ ఉన్నాయి. భావ సామీప్యం వల్లనే మానసికంగా గౌతమికి దగ్గర అవుతున్నా నేమో!

"సర్!"

'ఓహ్ లతా! కమాన్... మంచి సమయాని కొచ్చావ్. వీక్లీలో గౌతమి గారి 'అవిటి వాడు' అన్న కథ వచ్చింది. చూశావా? చాలా బా గుంది."

"అలాగా సర్!"

"రాయడమే కాదు. మంచి కథలు పదే పదే చదవాలి కూడా. అసలు మంచి రచయిత ఎల్లప్పు డూ మంచి పాఠకుడు కూడా అయి ఉండాలి."

"ఎస్ సర్! మీరు చెప్పినట్టు బాగా ఆలోచించి రాశాను." కాగితాలు అందించింది.

అందుకొని అన్యమనస్కంగానే చదివాను. ఈ అమ్మాయికి పనీ పాటా లేదు. అదే పనిగా కాగితా లు పాడు చేస్తున్నది అనుకున్నాను మనసులో.

"చూ డమ్మా! పట్టు.వదలకుండా రాస్తున్నావు. ప్రయత్నం మంచిదే. కథలో చెప్పదలచిన ఒక పాయింటు ఉండాలి. అది కథకు ఆత్మ. కథలు జీవితంలోంచి పుట్టుకు రావాలి. కథ బుద్ధిని కాక హృదయాన్ని తాకాలి. అది శిల్పం ద్వారా అను భూతి సంపదను సృష్టించడం వల్ల సాధ్యమవు తుంది. రస స్పృహలేని రచన నీరసంగా ఉంటుంది. ఈ విషయాలు మననం చేసుకుంటూ రాయి. మంచి రచయిత్రివి అవుతావు" అన్నాను - ఏదో చెప్పాలి గనక.

"అలాగే" అని కాగితాలు అందుకొని నమస్క రించి వెళ్ళిపోయింది లత.

సిలబస్ పూర్తి చెయ్యడం, పరీక్షలు, ఆ పేపర్లు చూడ్డం ఊపిరి సలపని అకడమిక్ పనులతో సతమయి ఇప్పు డిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్నా ము. ఇంట్లో వాలు కుర్చీలో కూర్చొని వీక్లీలోని గౌతమి కథ చదువుతున్నాను.

'ప్రియతమా-

జీవితం జీవించడానికే! అయితే ప్రేమలన్నీ విషాదాంతమే అయితే, నీ ప్రేమ నా కొద్దు. ఉత్తుత్తిగా అన్నానే కానీ, నువ్వే నాకు దూరమై పోతా వనుకున్నానా? ఏ పూవు తాలూకు పరిమళ మై పోయావ్? ఏ నక్షత్రం తాలూకు అంచుల్లో ఒదిగి ఉన్నావ్? ఏ ఉరుము వాకిట్లో మెరుపువై మిగిలావ్? ఎక్కడని వెతకను?"

సరాలను శ్రుతి చేసి ఆర్తిని పలికించే వాక్యాలు. శబ్దాల్లో నిద్రిస్తున్న అగ్ని పర్వతాలు బద్దలవుతున్న ట్టు, మాటల్లో దాగిన సముద్రాలు ఘూర్ణిల్లుతున్న ట్టు, వాక్యాల్లో విరుచుకు పడుతున్న తుపాను కలలూ, కన్నీళ్ళూ, సుఖాలూ, దుఃఖాలూ, విషాదం, ఆర్తి, వైయక్తిక, సమష్టి సృజనకు, వ్యక్తా వక్త ప్రయత్నం. జలపాతంలా, మబ్బులు మబ్బు లుగా దూకుతున్న పదాలు.

భావోద్రేకంలో, రసోన్మాదంలో, వివశత్వంలో కొ ట్టుకు పోతూ గౌతమి గారికి సుదీర్ఘమైన ఉత్తరం రాసి 'కేరాఫ్ ఎడిటర్' అడ్రసుకు పోస్టు చేశాను. ఎటువంటి సమాధానమూ గౌతమి నుంచి రాలే దు. వస్తుందని ఆశించి కూడా నేను రాయలేదు.

కేవలం నా తృప్తి కోసం మాత్రమే. చూస్తుండగా గౌతమి అంచెలు అంచెలుగా ఎదిగిపోయింది. ఆంధ్ర దేశంలో ఇప్పుడు గౌతమి పేరు తెలియని సాహిత్యాభిమాని లేడు. ఆమె రచన లేని ప్రముఖ పత్రికే లేదు. పుంఖానుపుంఖంగా వెలువడుతున్న ఆమె రచనలను ఒక్కటి కూడా విడవకుండా చదువుతున్నాను. ఎప్పటి కప్పుడు నా విమర్శనాత్మక అభిప్రాయాలను లేఖల ద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పటికి నా లేఖలు గౌతమి దగ్గర గుట్టలు గుట్టలుగా పేరుకొని ఉండి ఉంటాయి.

ఆ రోజు వాలు కుర్చీలో వాలి పేపరు చూస్తున్నాను. పె ద్దమ్మాయి ట్రాన్సిస్టర్‌ను మైకులా మోగిస్తున్నది. చి న్నమ్మాయి పెన్నులో సిరా పోస్తూ ఇంటి నిండా, ఒంటి నిండా ఒలకబోసుకుంటున్నది. చంటాడు పాల కోసం గుక్క పట్టి ఏడుస్తున్నాడు. ఇల్లాలు పోపు డబ్బాలోని చిల్లర మాయమైన చిదంబర రహస్యాన్ని వైన వైనాలుగా వర్ణిస్తున్నది.

అదిగో సరిగ్గా ఆ ఘట్టం జగుతున్నప్పుడు వచ్చింది లత. ఈ మధ్య ఈ అమ్మాయి సంగతే మరచి పోయాను.

"రామ్మా లతా ! బా వున్నావా ?" అంటూ ఆహ్వానించి కూర్చోమన్నాను.

లత ఇ ల్లంతా కలయజూస్తూ ఒద్దికగా కూర్చున్నది. ఇంట్లోని దృశ్యంలో మా ర్పేమీ లేదు. యథావిధిగా సాగుతూనే ఉన్నది.

"ఏం ఆలోచిస్తున్నావ్ లతా ? క్లాసులో వరూధిని, సత్యభామ, రంభ, ఊర్వశి మొదలయిన కథానాయికలతో విహరించే మాస్టారు ఈ ఇంట్లో ఈ పిల్లలతో, పిల్లల తల్లితో ఎంత నీరస జీవితం గడుపుతున్నాడని అనుకుంటున్నావా ?" చిన్నగా నవ్వుతూ అన్నాను.

"అఁ! అబ్బే అదేం కాదు సార్ !"

లతలో ఏం మార్పు లేదు. అదే బెరుకు. అదే జంకు. అదే ముభావం. అదే వినయం.

"సర్ ! ఇ వ్వాళ పేపర్ చూశారా సర్ !"

"చూస్తున్నాను ఏం ?"

"ఏం లేదు.. మీరు ఎప్పుడూ చెబుతుంటారే గౌతమి గా రని - వారికి ఇ వ్వాళ మన పట్టణంలోనే సన్మానమట. పేపర్‌లో ఉంది."



## ఏం తింటున్నారు?

"కాయగూరలు తింటూంటే కడుపు మంటగా ఉంటూందా? ఇంతకీ ఏం కూరలు తింటున్నా రేంటి?" అడిగాడు డాక్టర్ !

"ఆవకాయ, మాగాయ" చెప్పాడు రోగి.

షేక్ బాబ్జీ [మార్టేరు]

నా నరాల్లోని రక్తం జలపాత వేగం అందుకుంది. "మై గాడ్ ! గౌతమి గారు ఇక్కడి కొస్తున్నారా ? వా టె సర్‌ప్రైజ్ ! నిజంగానా ?" నమ్మలేనట్టు అన్నాను.

"పేపర్లో ప్రకటన ఉంది. చూ డండి సర్."  చూపించింది లత.

"నిజఁవే సుమా ! సాయంత్రం తప్పకుండా సన్మాన సభకు వెళతా ను. నువ్వు కూడా రా లతా ! ఇ లాంటివి చూస్తుంటే మన క్కూడా స్ఫూర్తి కలుగుతుంది" అన్నాను క ళ్ళద్దాలు తుడుచుకుంటూ.

"అలాగే సర్" అని వెళ్ళి పోయింది.

ఎప్పు డెప్పుడు సాయంత్రం అవుతుందా ? ఎప్పు డెప్పుడు నా అభిమాన రచయిత్రిని చూస్తానా అని నా మనసు ఉరుకులు పరుగులు పెడుతున్నది. సాయంత్రం కానే అయింది. గౌతమి గారు ఎలా ఉంటారో ? నా లేఖలు గుర్తున్నాయో, లేదో అసలు నాతో మాట్లాడుతుందో లేదో అనుకుంటూ సభా ప్రాంగణాన్ని చేరుకున్నాను.

హాలు జనంతో కిటకిటలాడుతున్నది. రంగు రంగుల విద్యుద్దీపాల జిలుగు వెలుగుల మధ్య వేదిక మెరిసి పోతున్నది.

మైకు ముందుకు నిర్వాహకు డొచ్చి "గౌరవనీయులయిన మన పట్టణ మేయర్ గారు సుప్రసిద్ధ రచయిత్రి కుమారి గౌతమి గారిని ఇప్పుడు సన్మానిస్తారు. కుమారి గౌతమి గారు మన మధ్య, మన పట్టణంలోనే ఉంటూ రచనలు చేయడం, అసలు వారు మన పట్టణ నివాసి కావడం మనకు గర్వకారణం. వారి నిప్పుడు వేదిక మీదికి రావలసిందిగా కోరుతున్నాను" అని స్వాగతం పలికాడు.

హర్షాతిరేకంతో చప్పట్లు మిన్నంటు తుండగా గౌతమి - కాదు లత - - వేదిక మీద కొచ్చి సభకు నమస్కరించింది. కలో - నిజమో తెలుసుకోలేని స్థితి. మెదడు పని చేయడం మానేసిన ట్లనిపిస్తున్నది నాకు.

"అసంఖ్యాకుల ఆదరాభిమానాల్ని చూరగొన్న నేను ధన్యురాలిని." లత మాట్లాడ్డం ప్రారంభించగానే సభా ప్రాంగణమంతా నిశ్శబ్దంగా మారిపోయింది.

"... అయితే ప్రతి కళాకారుని వెనక అతణ్ణి ప్రోత్సహించే శక్తి ఏదో ఒకటి ఉండి ఉంటుంది. అదృష్టవశాత్తు నాకు మా మాస్టారి సహాయ సహకారాలు, ఆశీస్సులు లభించాయి. రచనలో వారు నాకు అ ఆల దగ్గరి నుంచి నేర్పించారు. వారే గనక నన్ను ప్రోత్సహించకపోతే నే నింత దాన్నయ్యేదాన్ని కాదు. సాహిత్యాభిమానులంతా నన్ను ఆరాధిస్తున్నట్టుగానే నేను మా మాస్టారిని ఆరాధిస్తున్నాను. వారి ఆశీర్వాదం కంటే నాకు నిజమైన సన్మానం మరొకటి లేదు. వారు రాసిన ప్రతి విమర్శనాత్మక లేఖనూ నే నొక రాష్ట్రపతి అవార్డుగా, జ్ఞానపీఠం బహుమతిగా భావిస్తున్నాను. ఇప్పుడు జరిగే సన్మానం నాకు కాదు. సభాముఖంగా వారిని సన్మానించి నా ఋణం తీర్చుకోవా లనుకుంటున్నాను. దయచేసి మాస్టారు గారిని వేదిక మీదికి రావలసిందిగా కోరుతున్నాను" అని లత మాట్లాడ్డం ఆపింది.

సభా సదులు ఊపిరి బిగపట్టి నా కోసం చూస్తున్నారు. భావోద్వేగ్నంతో వణికి పోతూ నేను వేదిక మీదికి వచ్చాను.

"నన్ను ఆశీర్వదించండి మాస్టారూ" ఉబుకుతున్న కన్నీళ్ళను ఆపుకోడానికి ప్రయత్నిస్తూ, పాదాభివందనం చేసింది లత.

ఆనంద బాష్పాలతో కళ్ళు మసక బారుతుండగా లతను లేవనెత్తి హృదయపూర్వకంగా ఆశీర్వదించాను.

